తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
2 మార్చి 2026
పేజీలు - 8



# కోటంచకు కొత్త సొబగులు










- ఎమ్మెల్యే కృషితో రూపుదిద్దుకున్న ఆలయం
- పునర్నిర్మాణంతో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ
- కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మినరసింహుడుగా ఖ్యాతి
- రోజురోజుకీ పెరుగుతున్న భక్తుల తాకిడి
- కొనసాగుతున్న జాతర బ్రహ్మోత్సవాలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/రేగొండ, **(జనంసాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీసుకున్న ప్రత్యేక చొరవతో కోటంచకు కొత్త సొబగులు రూపుదిద్దుకున్నాయి.. కోరిన కోర్కెలు తీర్చే పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.. కనివిని ఎరుగని రీతిలో అతి తక్కువ కాలవ్యవధిలో రూపు దిద్దుకున్న ఈ ఆలయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.. అత్యంత వైభవంగా రూపాంతరం పొందిన ఈ ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకీ పెరుగుతుంది.. ఆలయం పునఃప్రారంభించిన కొద్ది రోజులకే జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో తరలివస్తున్న భక్తులతో ఆధ్యాత్మిక కళ ఉట్టి పడుతుంది..

### ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం ప్రశంసనీయం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మినరసింహ స్వామి పురాతన ఆలయంపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, రూ. 12.15కోట్లతో అభివృద్ధి చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఆధ్యాత్మికతకు నెలవుగా ఉన్న కోటంచ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం కొత్త రూపాన్ని సంతరించుకోవడానికి ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేశారు. రాయితో రూపుదిద్దుకున్న ఆలయం సహజత్వపు అందాలతో మెరిసిపోతుంది. రమణీయమైన శిల్పాలు స్తంభం నుంచి ఉగ్ర నరసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చిన దానికి సంకేతంగా మండపంలో నలు దిక్కుల స్తంభాల ఏర్పాటుతో ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. టీపీసీసీ ప్రెసిడెంట్ హోదాలో రేవంత్ రెడ్డి గత 2023 ఫిబ్రవరిలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా కోడవటంచ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు చేసేలా గండ్ర సత్యనారాయణ రావు అప్పట్లోనే కృషి చేశారు. రేవంత్



రెడ్డి సీఎం అయిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మిగతా 9లో..



## మేడారం తరహాలో మల్లూరు క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం



- టెంపుల్ టూరిజం ప్రాంతంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మంగపేట మార్చి 01(జనంసాక్షి) : మల్లూరు శ్రీ హేమాచల క్షేత్రాన్ని మేడారం తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు లు ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.

వార్త మెయిన్ 12లో




## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

- పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం
- మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం, మార్చి 01(జనంసాక్షి) : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

వార్త మెయిన్ 3లో

## ఎంఈఓ సరళను సన్మానించిన మాజీ ఎంపీపీ 'జక్క'



**చెన్నారావుపేట, మార్చి 1( జనం సాక్షి):** మండల విద్యాశాఖ అధికారిని, జల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ - నరసింహ స్వామి దంపతులను మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ ఘనంగా సన్మానించారు. ఆదివారం మండలంలోని జల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బైరి సరళ పదవి విరమణ సన్మానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే విద్యాశాఖకు, జల్లి జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, ఉపాధ్యాయులు జగన్మోహన్, నాయకులు అంబాల బిక్షపతి, కొర్ర మోహన్, బోడ రాంధన్, చాగంటి రాజు, జక్క కొమురయ్య, మెరుగు మహేష్, అంబాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య కమిషన్ సిఫారసులు సవరించాలి ఉపాధ్యాయ సంఘం డిమాండ్



**నిర్మల్ బ్యూరో, మార్చ్ 01,( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్య కమిషన్ సిఫారసులను వెంటనే సవరించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జాదవ్ వెంకట్రావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల జీతభత్యాలపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్లకు పైగా సేవ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రిటైర్మెంట్ సమయానికి లక్షన్నర జీతం పొందడంలో తప్పేముందని కమిషన్‌ను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా అంకితభావంతో ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వాములవుతారని గుర్తుచేశారు. పెరిగిన ధరలు, కుటుంబ పోషణ, పిల్లల విద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని వేతనాలపై వ్యాఖ్యానించాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, కంప్యూటర్ల ఏర్పాటు, కార్పొరేట్ స్థాయి సదుపాయాలపై దృష్టి పెట్టేలా సిఫారసులు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను కించపరిచే విధమైన సూచనలు చేయరాదన్నారు.
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్, రాములు నాయక్ కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించి, పీఆర్సీ విడుదల చేయాలని కోరారు.

## నిర్మల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్‌కు సన్మానం

**నిర్మల్ బ్యూరో, మార్చ్ 01, (జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన నిర్మల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ని 1993?1996 బీఎస్సీ బీజెడ్‌సీ బ్యాచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిత్రబృందం ఆదివారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి, తమ సహచరుడు ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన గణేష్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు మిత్రబృందం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారదర్శక పాలనలో వైస్ ఛైర్మన్ కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, మధుకర్, కృష్ణ గౌడ్, శ్రీప్రియ, అనీఫా, విజయ, ఉషన్న, లెనిన్ బాబు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

### ఖిలా వరంగల్ చమన్ సెంటర్లో ట్రంప్ నేత న్యాహు దిష్టిబొమ్మ దగ్ధం




**వరంగల్ ఈస్ట్, మార్చి 01( జనం సాక్షి)** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను నిరసిస్తూ ఈరోజు ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో ఆ దేశాధినేతల దిష్టిబొమ్మను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కార్యకర్తలు దగ్ధం చేశారు. అమెరికా ఇజ్రాయిల్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికార ప్రతినిధి గంగుల దయాకర్ నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడుతూ గతంలో కూడా ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలు ఇరాన్ పై దాడి చేశాయని మళ్లీ తిరిగి గత రెండు రోజులుగా ఇరాన్ దేశంపై వైమానిక దాడులు చేస్తున్నాయని ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలు విరుద్ధమని అన్నారు. ఒక దేశ అంతర్జా అంతర్గత విషయాలలో జోక్యం చేసుకునే అధికారం మరొక దేశానికి ఉండదని ఏ సమస్య అయినా ఉద్భవిస్తే ఆ దేశ ప్రజలే పోరాడి పరిష్కరించుకోవాలి కానీ అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ధిక్కరించి అమెరికా సామ్రాజ్యవాద దేశం జినోసైడ్ ఇజ్రాయిల్ హంతక ప్రభుత్వాలు కలిసి , ఇరాన్ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అన్వాయుధాలు తయారుచేసుకుంటున్నదని ప్రపంచ మానవాళికి ముప్పని చెప్పి ప్రపంచ ప్రజలను నమ్మించి ఈ దాడు లకు పాల్పడుతున్నాయి. చాలా ఏళ్ల క్రితమే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అన్వాయిదాలను కలిగి ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. సామ్రాజ్యవాద దేశాలకు తలోగ్గని దేశాలపై అసంబద్ధ ఆరోపణలు చేసి ఆ దేశాల ఆక్రమణకు పూనుకోవడం అక్కడి ప్రభుత్వాలను కూల్చివేయడం హత్యాకాండ కొనసాగించడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య . పశ్చిమ ఆసియా ప్రాంతంలో చమురు నిల్వల పై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ దాడులను చేస్తున్నది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం నిన్న వెనిజులా నేడు ఇరాన్ రేపు మరొక దేశంపై దాడి చేసే దురాక్రమణ విధానాలు అనుసరిస్తు ఆదేశాల సార్వభౌమాధికారాన్ని హరిస్తున్నది .ప్రపంచ పోలీస్ అమెరికా , దాని దుష్ట కూటమి మూడవ ప్రపంచ దేశాలపై జరుపుతున్న ఈ దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజలకు మద్దతు తెలపాలని ప్రజలు ప్రజాసామికవాదులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగుల రంజిత్ ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ బండి వెంకటేశ్వర్లు ఎండి అక్బర్ కుమారస్వామి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలను మరవద్దు



**బచ్చన్నపేట మార్చి 1 ( జనం సాక్షి):** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరులను మర వద్దు అని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనం గా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లా డుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచి తమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రా యంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు కన్నీటి నివాళులు. త్యాగా లు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదని పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించిందిఅది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు .నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసరాజశేఖర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పాకాల కుమ్మర స్వామి మాదిగ, మండల సీనియర్ నాయకులు బొడ్డు నవీన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అల్వాల విజయ్ కుమార్ మాదిగ, టౌను ప్రధాన కార్యదర్శి, గంధ మల్ల నాగరాజు, కొల్లూరు సంపత్, చెల్లపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగ, కర్రె శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల మల్లేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల నాయకులు ఆల్వాల స్వామి మాదిగ, బేడ బుడగల జంగాల హక్కుల సమితి మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు పాల్గొన్నారు

## ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం



**చెన్నారావుపేట, మార్చి1( జనం సాక్షి):** సుభాష్ చంద్రబోస్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోజిపేట నారాయణ తండా గ్రామ సర్పంచ్ లావుడియ చందును ఘనంగా సన్మానించారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లావుడియ చందు సుభాష్ చంద్రబోస్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఉంటూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో జోజిపేట నారాయణ తండా సర్పంచ్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషకరమైన విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల మల్లయ్య, వరంగంటి సంతోష్, సిద్ధ జనార్ధన్, ఒంటరి క్రాంతి, లక్కిడి కోమాల్ రెడ్డి, ఇస్లావత్ స్వామి, తూటి చిన్న శ్రీను, చిలుక రాజేష్, దిలీప్, అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో సరళ అందించిన సేవలు మరువలేనివి

**జల్లిలో మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ పదవి విరమణ సన్మాన సభ**



**చెన్నారావుపేట, మార్చి 1 (జనంసాక్షి):** విద్యాశాఖలో మండల విద్యాశాఖ అధికారిని, జల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ అందించిన సేవలు మరువలేనివని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, నర్సంపేట, గీసుకొండ మండల విద్యాశాఖ అధికారులు కొర్ర సారయ్య, రవీందర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు పూజారి సురేందర్ గౌడ్ లు అన్నారు. ఆదివారం మండలంలోని జల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారిని, జల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళ పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బైరి సరళ – నరసింహస్వామి దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో బైరి సరళ అనేక సేవలు అందించారన్నారు. మండల విద్యాశాఖ అధికారినిగా చెన్నారావుపేట మండలంలో ఆమె అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంతేకాక ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, జయ, ప్రభాకర్ రావు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్న, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, వరంగల్ రిటైర్డ్ ఎంఈఓ గంప అశోక్, పర్వతగిరి రిటైర్డ్ ఎంఈఓ గాయపు లింగారెడ్డి, జల్లి పాఠశాల ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు జగన్మోహన్, సరిత, అశోక్, శైలజ, బిక్షపతి, అనిత, లక్ష్మయ్య, పద్మావతి, రాము, సిఆర్పిలు సంపత్, స్వామి, శ్రీనివాసచారి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వప్న, ఎమ్మార్సీ సిబ్బంది అశోక్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు తరలి వెళ్లిన ఉద్యమకారులు

**హామీలు అమలు చేస్తామన్న ప్రకటన పట్ల కృతజ్ఞతలు**




**మల్హర్,మార్చి 01 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు ఇస్తామని ఆరు గ్యారంటీల్లో పొందుపరచి వాటి అమలుకు ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రకటన చేయడం పట్ల (టియూఎఫ్) తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతగా కరీంనగర్ ఫిలీం భవన్‌లో ఆదివారం నిర్వహించిన కృతజ్ఞత సభకు మండల ఉద్యమ కారులు తరలి వెళ్తు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ వేసి ఉద్యమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. హామీ ఇచ్చి అమలుకు సిద్ధ పడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రకటన చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,వివేక్ వెంకటస్వామి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మల్హర్ రావు మండల అధ్యక్షులు బూడిద సతీష్, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, ఆకుల సదానందం, దేవి భూమయ్య, కోండ్ర సారయ్య, జునగరి పద్మ. యాదండ్ల చిన్న గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూరు సహకార సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ.14.69 లక్షల ప్రోత్సాహక బహుమతులు



**భీమదేవరపల్లి మార్చి 01 (జనంసాక్షి) :** మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి , మార్కటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యుల పిల్లలకు విద్యా ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ఎంసెట్–2025 మొదటి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మెడిసిన్,డెంటల్, ఫార్మాడి కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.21,000 చొప్పున, ఇంజనీరింగ్,బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్,నర్సింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు రూ.16,000 చొప్పున మొత్తం 90 మంది విద్యార్థులకు రూ.14,69,000 విలువైన ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు సంఘం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సేవలపై డాక్యుమెంటరీ మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2008 సంవత్సరంలో ఈ స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.2008 నుండి 2025 వరకు మొత్తం 1,458 మంది విద్యార్థులకు ఇప్పటివరకు రూ.1,39,22,500 ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం.రాంరెడ్డి, ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య,కార్యవర్గ సభ్యులు ఈర్ల మూగయ్య,కంది రవిందర్ రెడ్డి,అంబాల రాములు,బేల కనుకమ్మ,చెవ్వల్ల బుచ్చయ్య,గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరారెడ్డి,కర్రె మహేందర్,మండ శ్రీనివాస్,బొల్లంపెల్లి కుమారస్వామి, శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంతతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం



**ఖానాపూర్ మార్చి 01 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేశారు. ఆదివారం ఆర్ఐ ఎన్.రాజు మున్సిపల్ సిబ్బందితో కలిసి వ్యాపార సముదాయాలు, నివాస గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని పలువురికి అవగాహన కల్పించారు. అలాగే ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఇంటి పన్ను సకాలంలో చెల్లించి అపరాధ రుసుములకు తావు లేకుండా చూసుకోవాలని వినియోగదారులకు సూచించారు. వ్యాపార సముదాయాల యజమానుల నుండి మున్సిపల్ ఇంటి పన్ను వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు రమేష్, అరుణ్, రాకేష్ లతోపాటు జూనియర్ అసిస్టెంట్ దీరాజు ఉన్నారు.



## మాదిగ అమరవీరులకు నివాళి

**ఎస్సీ వర్గీకరణ విజయం అమరుల త్యాగ ఫలితం: మాట్ల వెంకటస్వామి**

**భీమదేవరపల్లి మార్చి 01 (జనంసాక్షి) :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ఆదివారం మాదిగ అమరవీరులకు మండల మాదిగ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో జోహార్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాలుగా సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అనేక మంది మాదిగ అమరవీరులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు.వారి త్యాగాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. అమరవీరుల పోరాటం సామాజిక న్యాయం సాధనకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ జాతి అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయాన్ని అమరవీరులకు అంకితం చేస్తూ వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పోర్నందుల సురేష్,మాజీ ఉపసర్పంచ్ కొలుమూరి రాజు, మాదుగుల అశోక్, రేణిగుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్‌రాజ్, తూముల స్వామి,బుగ్గ సుధీర్, తాడూరి చిరంజీవి, మాదుగుల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహానికి ప్రతీకగా నిలుస్తున్న మిలీనియం బ్యాచ్



**ఖానాపూర్ మార్చి 01 (జనంసాక్షి):** 1999–2000 10వ తరగతి మిలీనియం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు స్నేహానికి ప్రత్యేకగా నిలుస్తు న్నారు. ఆదివారం తమతో చదువుకొని రెండు కిడ్నీలు కోల్పోయి అనారో గ్యంతో బాధపడుతున్న నజీముద్దీన్ కు మేమున్నామని భరోసా కల్పిం చారు. మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో నివాసం ఉంటున్న నజీ ముద్దీన్ ఇంటికి వెళ్లి మిత్రులంతా కలిసి పోగుచేసిన 30 వేల నగదు తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నజీముద్దీన్ మిత్రుల ఔదార్యానికి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో మిలీనం బ్యాచ్ విద్యార్థులు జన్నారపు శంకర్, వేల్పుల నవీన్, ఎనగందుల నరేష్, లోకిని జూని కుమార్, రవికుమార్, శశిధర్, రమేష్ గౌడ్, గణేష్, దిలావర్పూర్ ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఉన్నారు.

## సీనియర్ విలేఖరి రమణారెడ్డికి మండల పాత్రికేయుల ఘన నివాళి



**భీమదేవరపల్లి (జనంసాక్షి) :** మండలంలోని చంటయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.ప్రజా సమస్యలపై నిరంతరం కలం పట్టిన ఆయన మరణం మండలానికి తీరని లోటుగా నిలిచింది. ఆదివారం మండల పాత్రికేయులు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్నేహితులు,పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు తాళ్లపెల్లి సురేందర్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా రమణారెడ్డి మండలంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ముందుండేవారని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ జర్నలిజం వృత్తికి ప్రత్యేక గౌరవం తీసుకొచ్చారని అన్నారు. నిజాయితీ, నిబద్ధత,సామాజిక బాధ్యతతో వార్తలు రాసిన రమణారెడ్డి యువ పాత్రికేయులకు ఆదర్శంగా నిలిచారని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. మండల జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రియులు అజయ్, గుడి కందుల విజయ్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, కొలుగూరి శ్రీనివాస్, మాదుగుల సంతోష్,మాదుగుల రామకృష్ణ,మేకల శ్యామ్, పలువురు పాత్రికేయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



**గూడూరు, మార్చి01(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమక్తపు మురళీ ఆదేశాను సారం,మానుకోట జిల్లా అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు పిలుపు మేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం సమావేశం జరిగినది. ఈసమావేశంలో గూడూరు మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పాపాని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా ఎలాగం భాస్కర్, కోశాధికారి గా పాపాని రమేష్,అదేవిధంగా మండల యూత్ అధ్యక్షులునిగా బత్తుల యశ్వంత్,మహిళా మండల అధ్యక్షురాలుగా పోగు జయ,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈసందర్భంగా పాపాని శ్రీనివాస్ మాట్లాడుతూ గూడూరు మండలంలో పద్మశాలి సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, మాపై ఎంతో నమ్మకము ఉంచి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర,జిల్లా అధ్యక్షులకు,జిల్లా నాయకులకు,జిల్లా కార్యవర్గ సభ్యులకు, పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా బాద్యులు, కార్యవర్గ సభ్యులు వేముల ఏకాంతం, సామల చంద్రమౌళి,నామాని సదానందం, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్క అశోక్



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. ఆదివారం మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తొగరు విజయపాల్ రెడ్డి సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి తల్లి సుశీల, సోదరి శ్రీలక్ష్మిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, కంది వెంకట్ రెడ్డి, నూనె భాస్కర్, అంబాల బిక్షపతి, కొర్ర మోహన్, బోడ రాంధన్, చాగంటి రాజు, జక్క కొమురయ్య, మెరుగు మహేష్, అంబాల ప్రవీణ్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మహా యజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ మ్మెల్యే



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో గల గాయత్రి మందిరంలో గత రెండు రోజులుగా జరుగుతున్న 24 కుండముల గాయత్రి మహా యజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయత్రి పరివారం గొప్ప ఆధ్యాత్మిక సమూహంగాఎదిగి ప్రజల్లో వైదిక మరియు ఆధ్యాత్మిక సౌరభాలను పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ రావు, ఎస్పీయం జిఎం మాజేటి అనిల్ కుమార్, నాయకులు పొలాడి హనుమంతరావు, రామకృష్ణ, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం

### వేలాది సంఖ్యలో హాజరైన భక్తులు



**నిర్మల్ రూరల్, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీగిరి క్షేత్రం ఈశ్వరి మాత ప్రాంగణం విశ్వనాథ్ పెట్‌లో గల శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం శ్రీవల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాల తో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు,యజ్ఞ కార్యక్ర మాలను నిర్వహించారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వేద పండితులు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనూజ్ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ వల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అత్యంత వైభవంగా సాగిన సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి నిర్మల్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిజామాబాద్,కరీంనగర్ నుండి అనేకమంది భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా వేద పండితులు చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి మంగళవారం స్వామివారిని దర్శించు కోవడానికి వందలాది మంది భక్తులు వస్తుంటారని తెలిపారు.భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు.ఆలయ అభివృద్ధికి అనేకమంది దాతలు తమ వంతుగా విరాళాలు, సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని,దాతలు తమ వంతుగా సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు మాత రాజరాజేశ్వరి దేవి,బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్న భూమయ్య,భక్తులు బద్రి శ్రీనివాస్,వెంకటేశ్వరరావు,బద్దం సత్యనారాయణ ఎస్.పి కిషన్,రవీందర్ రెడ్డి,దినేష్ ,వీరనారాయణ స్వామి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## అలరించిన నీరజ ఓరుగల్లు స్వరాలజల్లు

- పాటలతో పరవశించిన కళాకారులు
- ఉత్సాహంగా సాగిన 23వ సీజన్



**వరంగల్ ఈస్ట్, మార్చి 01 (జనంసాక్షి):** వరంగల్ నగరానికి చెందిన నీరజ ఓరుగల్లు స్వరాజల్లు మేఘ మ్యూజికల్ ఈవెంట్ అధ్యంతం అలరించింది. నీరజ ఓరుగల్లు స్వరాలజల్లు 23వ సీజన్ నిర్వాహకురాలు పుల్లఖండం నీరజ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని పబ్లిక్ గార్డెన్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది. ఇందులో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రలనుంచి కాకుండా ఉత్తర ప్రదేశ్ ఒరిస్సా మొదలైన రాష్ట్రల నుంచి కూడా సుమారు 40 మంది కళాకారులు హాజరయ్యారు. ఒక్కొక్కరు మూడు పాటల చొప్పున వందలాది పాటలు పాడి ఆహుతులను అలరించారు. రకరకాల సినిమా పాటలే కాకుండా జానపద పాటలు పౌరాణిక పద్యాలు గాయకులు పాడారు. విజేతలైన వారికి బహు మతులను సాయంత్రం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పాడాలని కోరిక తపన ఉత్సాహం ఉన్నటువంటి కళాకారులను ప్రోత్సహించడం కాకుండా వారిలో మరింత ప్రేరణ కలిగించే విధంగా ఇలాంటి ఈవెంట్స్ దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ గంటాడి కృష్ణ, సింగర్ ప్రణయ్ కుమార్, డాక్టర్ దివ్య చందన, ప్రొఫెసర్ తిరుపతయ్య, బన్న ప్రభాకర్, రాజేష్ పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి

### ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ

**చిట్యాల, మార్చి 01(జనంసాక్షి):** మండలం కేంద్రంలోని నవాబుపేట గ్రామంలో మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన నేరెళ్ల ఓదెలు మాదిగ, అనంతరం వారు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నవాబుపేట సర్పంచ్ పర్లపెల్లి రవి. ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి నాయకులు జిల్లెల్ల పోశాలు మారపల్లి మొండయ్య ములుగురి సప్న సమ్మయ్య శంకర్ రాజ మల్లయ్య మాదిగలు పాల్గొన్నారు.



### బాధితులతో స్నేహంగా..

## నిందితులతో కఠినంగా ఉండాలి

చిట్యాల సీఐ మల్లేష్



**చిట్యాల, మర్చి 01(జనంసాక్షి):** స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉంటూ,నేరస్తులతో అప్రమత్తంగా ఉండాలని చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ మల్లేష్, కోరారు , ఆదివారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ పై సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్‌తో కలిసి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో వ్యవహరించే తీరుపై ఆయన కీలక సూచనలు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో ఎంతో స్నేహపూర్వకంగా ఉండాలని ,వారి సమస్యలను సానుభూతితో విని భరోసా కల్పించాలన్నారు కానీ, తప్పు చేసిన నిందితుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని కోరారు. డ్యూటీకి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా లాఠీలు వెంట తీసుకెళ్లాలని సరైన సమయానికి విధులకు హాజరు కావాల న్నారు. విధి నిర్వహణలో ఎక్కడా లాలూచీ పడకూడదని, నిజాయితీగా పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టను కాపాడాలని సూచించారు. ప్రజల దృష్టిలో పోలీస్ ఇమేజ్‌ను పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై త్రీ ఈశ్వరయ్య, లాల్ సింగ్, అస్లాం,సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి భావంతో మానసిక ప్రశాంతత



**బోథ్, (జనంసాక్షి):** భక్తి భావంతో మానసిక ప్రశాంత అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కనుగుట్ట గ్రామంలో నిర్వహించిన శబరి మాత రెండోవ వార్షికోత్సవానికి వేరెవరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి ప్రపత్తులతో మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. పరోపకార జీవనాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులకు సేవ చేసే భాగ్యం ప్రతి ఒక్కరు పొందాలన్నారు.మానవత విలువలతో పాటు ఆధ్యాత్మిక చింతను పెంపొందించుకోవాలన్నారు.అలాగే ఆశ్రమంలో నూతనంగా పది లక్షలతో నిర్మించే షెడ్డుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మహేందర్, ఉమేష్ సర్పంచ్ అనిత,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో మరణించి కూడా జీవిస్తున్నారు

- సదశయా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కోరళ్ల రాం రెడ్డి




**బెల్లంపల్లి, మార్చి 1, (జనంసాక్షి):** నేత్రదానం వల్ల మరణించి కూడా జీవిస్తున్నారని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కోరళ్ళ రాంరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలో నేత్రదాత బింగి అశోక్ కుమార్ సంస్మరణ సభకు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం తప్పదని, జీవించినపుడు ఇతరులకి సహాయపడాలని బింగి అశోక్ కుమార్ నేత్రదానం ద్వారా మరణించిన కూడా జీవిస్తూ ఆయన నేత్రాల ద్వారా ఈ ప్రపంచాన్ని చూస్తున్నారని అన్నారు. ఈయన స్ఫూర్తితో మరింత మంది నేత్ర అవయవ దానాలకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అశోక్ కుమార్ కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలందరూ మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి యొక్క కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని, దీంతో ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని అన్నారు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వివరించారు. శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సకు ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదాత బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు భార్య బింగి రాజకుమారి, తల్లి బింగి వెంకమ్మ, కుమారులు కొడళ్ళు బింగి శ్రావణ్ కుమార్ - తేజస్విని, బింగి సంతోష్ కుమార్ - మౌనికను అభినందించి ప్రశాంస పత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు బింగి మురళి, బింగి సత్యనారాయణ, బింగి పోశం, ఇతర కుటుంబ సభ్యులు, మాజీ కౌన్సిలర్ నీలి కృష్ణ, సామాజిక కార్యకర్త గజెల్లి మోహన్, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రెడ్డి దంపతులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ విద్యా వేత్త, సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ గోగుల ప్రభాకర్ రెడ్డి-సృజన దంపతుల పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు కంది కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం రాత్రి తమ ఇంట్లో ఉన్న ప్రభాకర్ రెడ్డి- సృజన దంపతుల పై భూతగదాను దృష్టిలో పెట్టుకుని మట్ట మధుసూదన్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు, మరికొంతమంది కిరాయి వ్యక్తులతో కలిసి కర్రలతో దాడులు చేసి చంపడానికి ప్రయత్నించారన్నారు. ఏమైనా సమస్యలుంటే చట్టపరంగా ముందుకెళ్లాలి గాని గొడవలకు దిగి దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. తక్షణమే పోలీసులు దాడికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వాటర్ ప్లాంట్లకు లైసెన్సులు తప్పనిసరి



**అసిఫాబాద్, మార్చి 1(జనంసాక్షి) :** ఆసిఫాబాద్ పట్టణంలోని 13 మినరల్ వాటర్ ప్లాంట్లలో సీఐ బాలాజీ వరప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్లాంట్ల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.ప్లాంట్లకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, లేనిపక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీలు వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల్లో కలకలం రేపాయి.

## కాంగ్రెస్ నాయకుని మృతికి నివాళులు



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం 28వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఫీ దంపతులు శనివారం సిద్దిపేట సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే కాగా ఆదివారం రఫీ దంపతుల పార్థివ దేహానికి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. రఫీ మృతి బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కు తీరని లోటని, ప్రజల మనిషిగా ఎదిగిన రఫీని రోడ్డు ప్రమాద రూపంలో కబళించడం అత్యంత విషాదకరం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నయిం, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, నాయకులు బండి రాము, బండి లక్ష్మణ్, హనీఫ్, చిప్ప మనోహర్, మత్తమారి రాయమల్లు, పున్నం చంద్రు, బండి లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, కల్లూరి మల్లేష్, ఒజియార్, ఇక్రముద్దిన్, అక్బర్, ఖాజా, ఖదీర్, ముక్తర్, కిరణ్, సాధిక్, ఇలియజ్ తదితరులు పాల్గొన్నారు.



## బెడ్డల సౌజన్యకు ఘన సన్మానం

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ ను ఆదివారం నేతకాని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నేతకానీలు రాజకీయ పరంగా వెనకబడి ఉన్నారని, రాజకీయ అవకాశాల్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలాలి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజం, బెల్లంపల్లి మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సదువుల వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు కామెర రాములు, ఉపాధ్యక్షుడు దుర్గం సురేష్, ప్రధాన కార్యదర్శి జాడి రమేష్, నాయకులు పాగిడి తిరుపతి, దుర్గం కృష్ణమూర్తి, గోమాస వినోద్, రత్నం సోము, చల్లూరి రాహుల్, దుర్గం భీమయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి



**బెల్లంపల్లి, మార్చి 1, (జనంసాక్షి):** యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామంలో జంగంపల్లి ఎర్రయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై ద్రుష్టి సారించాలని అన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని, గెలుపుకు పొంగి పోవద్దని, ఓటమికి కుంగి పోవద్దని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తి చాటలని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో 40 జట్లు తలపడనున్నాయని, 12 రోజుల పాటు మ్యాచ్లు జరగనున్నాయని నిర్వాహకులు జంగంపల్లి చంద్రశేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో దుగ్నెపల్లి మాజీ సర్పంచ్ జుమ్మిడి భానయ్య, బట్వన్ పల్లి సర్పంచ్ సింగతి రాజేష్, మాల గురిజాల కాంగ్రెస్ యూత్ నాయకుడు గోమాస శ్రీకాంత్, దుగ్నెపల్లి ఉపరార్పంచ్, ఎర్రయ్య కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ నెట్, బాల్స్ అందజేత

**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని ఎస్.టి కాలనీలో యువతకు ప్రోత్సాహం కల్పిస్తూ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు సయ్యద్ ఇమ్రాన్ వాలీబాల్ నెట్ మరియు బాల్స్‌ను అందజేశారు. యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి చూపాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.ఁగ్రామంలో క్రీడా సదుపాయాలు మెరుగుపర్చడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.యువకులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, క్రీడల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్మశాన వాటిక పనులు ప్రారంభం



**తాండూర్, మార్చి 01(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజ కవర్గంలో తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మకుంట సమీపంలో శ్మశానవాటిక నిర్వహణ పనులను ఆదివారం సర్పంచ్ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు, దాతల సహకారంతో శ్మశాన వాటిక నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ గ ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ వార్డు సభ్యులు ఎండి జూబైర్ సింగారపు శ్రీధర్ ఉప్పట్ల దుర్గా చరణ్ పెద్దపైన లలిత-మహేష్ మాజీ వార్డ్ మెంబెర్ పెదపోయిన రాజేశం ముష్కే సాగర్ తాండూర్ యూత్ నాయకులు, మైనార్టీ యూత్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాస్వామికం

## పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్



**రామకృష్ణాపూర్, మార్చి 01(జనంసాక్షి):** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, విప్ బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాస్వామికమని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక కాకుండా అడ్డుకున్న మంత్రి వివేక్ సౌమ్యుడు అనే ముసుగులో అరాచకాలు చేయడం సిగ్గుచేటన్నారు. 22 స్థానాల్లో కేవలం 7 స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ పీఠం దక్కించుకోవాలనే దురుద్దేశ్యంతో ఎన్నిక వాయిదా పడేలా కుట్రలు పన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని మండిపడ్డారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారంలో బాగంగా నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కార్యాలయానికి సుమారు యాభై కార్లలో వచ్చి ఘర్షణ వాతావరణాన్ని నెలకొల్పి బాల్క సుమన్, బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ఆడిన చదరంగంలో న్యాయమే నెగ్గుతుందని, ప్రజల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాడి శ్రీనివాస్, అనిల్ రావ్, రెవెల్లి ఓదెలు, పారుపెల్లి తిరుపతి, జిలకర మహేష్, గడ్డం రాజు, సతీష్ పాల్గొన్నారు.

# పద్మనాభం సేవలు మరిచిపోలేని

## వీడ్కోలు సభలో వక్తలు



**బెల్లంపల్లి, మార్చ్ 1, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఘన్పూర్ పంచాయతీ కార్యదర్శి పద్మనాభం సేవలు మరిచిపోలేనివని వక్తలు అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని అగర్వాల్ భవన్ లో ఏర్పాటు చేసిన పదవీవిరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు వారు మాట్లాడారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పద్మనాభం పంచాయతీ కార్యదర్శిగా నెన్నెల, బిమిని మండలాలకు విశేష సేవలు అందించారని అన్నారు. రెండు మండలాల్లో సుదీర్ఘ కాలం పని చేసి అందరికి తలలో నాలుకలా మసలుకున్నాడని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పెద్దన్నలా వ్యవహరించి ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించి ట్రబుల్ షూటర్ గా ఉన్నారని అన్నారు. బిమిని మండలంలో, నెన్నెల మండలంలోని నెన్నెల, నందులపల్లి, ఘన్పూర్ పంచాయతీలకు పంచాయతీ కార్యదర్శిగా పద్మనాభం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజం అని ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్, నెన్నెల ఎంపీడీఓ అబ్దుల్ హై, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో నరేష్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, బిమిని, నెన్నెల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, నెన్నెల, బిమిని కన్నెపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పరిషత్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, మార్చ్ 1, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ముష్కె వెంకట్ కుటుంబానికి మిత్రులు రెండు లక్షల ఆర్థిక సహాయం మిత్రబంధాన్ని చాటుకున్నారు. 2000 బ్యాచ్ కు చెందిన ముస్కె వెంకట్ సహ పోలీసు ఉద్యోగులు వెంకట్ కుటుంబం ఆపదలో ఉందని, ఆకుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రెండు లక్షల రూపాయలు సేకరించి చెక్ ను ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా ఆపన్న హస్తం అందిస్తూ ఇదిరా స్నేహమంటే అని పోలీసుశాఖలో ఔరా అనిపించుకున్నారు.

# విద్యార్థుల సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 1, (జనంసాక్షి)**సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలుర సమీకృత వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో ఆదివారం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన సరఫరా, త్రాగునీరు, వసతి, వంటశాల ఏర్పాట్లను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ.. వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, హాస్టల్ స్థాయిలో పర్యవేక్షణ, సమన్వయంలో తాత్కాలిక లోపం కారణంగా భోజన సరఫరా, కొంతమంది ప్రాథమిక సౌకర్యాలలో అంతరాయం ఏర్పడినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టడం జరిగిందని, విద్యార్థులకు నిరంతర భోజన సరఫరా, శుద్ధమైన త్రాగునీరు, వసతి, వంటశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందిని కఠినంగా హెచ్చరించడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే బాధ్యులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు అందేలా చూడాలి

### గూడూరు పట్టణగౌడ యూత్ అసోసియేషన్ ఏర్పాటు

### గౌడ కులస్తులంతా ఒకే తాటిపై ఉండాలి



**గూడూరు,మార్చి01(జనంసాక్షి):**ప్రభుత్వ సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు అందేలా చూడాలని అసోసియేషన్ సభ్యులు అన్నారు.ఆదివారం గూడూరు పట్టణ కేంద్రంలోని అంగడి సెంటర్ గౌడ యువకులంతా ఒకే తాటిపై ఏర్పడి గూడూరు, చెంద్రుగూడెం గ్రామానికి చెందిన గౌడ కులస్తులంతా కలసి గౌడ యూత్ అసోసియేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గూడూరు పట్టణ కేంద్రంలో ఉన్న గౌడ యువకులంతా ఏకమై,ఐకమత్యంతో ఉండాలని,ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి గౌడ కులస్తులకు అందే విధంగా చొరవ చూపాలని అన్నారు.తాటి చెట్టు ఎక్కాలంటే ప్రాణంతో చెలగాటమేనని,గౌడ్స్ తాళ్లు గిసేటప్పుడు ప్రమాదావాషత్తు చెట్టు మీద నుంచి పడి తీవ్రంగా గాయపడినటువంటి వారికీ ఎక్స్గ్రేషియా అందించేటువంటి పథకాలను వారికీ చేరావేసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుండాలని,గాయపడినటువంటి వారికీ మన అసోసియేషన్ నుండి భరోసాను కల్పించాలని వారు కోరారు.గౌడ కులస్తులకు తాటి,ఈత వనాలు పెంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. ఈకార్యక్రమంలో కప్పల అనిల్ కిషోర్ గౌడ్,పానుగంటి రామకృష్ణ, కన్న వెంకన్న, పూల్లూరు భాస్కర్, బత్తిని శంకర్, తండా హరీష్, బీమగాని వేణు, బొల్లికొండ రాజు, పూజారి సందీప్,కోల రంజిత్, పానుగంటి అజయ్, ఊడుగుల మురళీ,జనగాం రాజశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు



( జనం సాక్షి )-. **మార్చి01**గోవిందరావుపేట తల్లిదండ్రులను మించిన దైవం వేరే లేదని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఎంత చేసిన తక్కువేనని నేతాజీ నగర్ గ్రామానికి చెందిన మాజీ పంచాయతీ వార్డు సభ్యులు పున్నం చందర్ అన్నారు. ఆదివారం మీడియాతో పున్నమి చందర్ మాట్లాడుతూ కస్న నాయక్ 98, సాలమ్మ 95 మా తల్లిదండ్రులు ఇప్పటికీ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని అన్నారు. మా తల్లిదండ్రులకు మేము నలుగురం అన్నదమ్ములం ముగ్గురు కుమార్తెలు మొత్తం ఏడుగురు సంతానం ఉన్నాం. మా తల్లిదండ్రుల కోరిక మేరకు మా అన్నదమ్ములు ఆడపిల్లలు వారి పిల్లల పిల్లలు అందరం మా తండ్రి స్వగ్రామమైన గోవిందాపురంలో తల్లిదండ్రులను సన్మానిస్తూ అందరం కలుసుకోవడం జరిగిందని అన్నారు. మూడు తరాల కు చెందిన వాళ్ళం ఒకే వేదిక మీద మా తల్లిదండ్రుల కోసం కలవడం ఒక అపూర్వ కలయికగా జరిగిందన్నారు. తల్లిదండ్రులు 100 వసంతాలను పూర్తి చేసుకో బోయ సమయంలో చేసిన ఈ కార్యక్రమాన్ని చూసి సంతోషంతో ఉప్పొంగిపోయారని అన్నారు. కాగా ఈ కార్యక్రమం గ్రామస్తులను ఎంతో స్ఫూర్తిని నింపింది. పున్నం చందర్ చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు కొనియాడారు. తల్లిదండ్రులకు బువ్వ పెట్టకుండా హింసిస్తున్న కొడుకులను చూస్తున్న ఈరోజుల్లో వందమంది కుటుంబ సభ్యులు ఒక చాటు మీద చేరి నిర్వహించిన వేడుక అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్ కంకణాల నరసయ్యకు అభినందన



. (జనం సాక్షి. )-. **మార్చి01**గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కంకణాల నర్సయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ మాట్లాడుతూ నరసయ్య ఆత్మ డైరెక్టర్ గా మండలానికి విశిష్టమైన సేవలు అందించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేళ్ల హరిప్రసాద్, పులుగుజ్జు వెంకన్న, గోవిందరావుపేట సర్పంచ్ లావుడ్య జోగ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ, యూత్ నాయకులు తాటి శ్రీను, మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- చెన్నారావుపేట నుండి కాంగ్రెస్‌లో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, మార్చి 1 (జనంసాక్షి):** కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం చెన్నారావుపేట గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కంది శ్వేత భర్త చైతన్య రెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, జున్నుతుల మహేందర్ రెడ్డి, అడుప అశోక్, హంస సాంబయ్య, మహేందర్, గుంటి బిక్షపతి, ఉప్పునూతుల రాజు, మరాటి రాజు, మంద ముక్తేశ్వర్, కుండె సురేష్, కిరణ్, సాగర్, దర్శి, మున్నాలతో పాటు మరి కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సం పేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప అభివృద్ధి చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ లో చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ చేరకుండా ఆమె భర్త చేరడం గమనార్హం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, రాధారపు ప్రతాప్ రెడ్డి, కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, వనపర్తి శోభన్, గుగులోతు ఈర్య, నాని, పాల్గొన్నారు.



## ఉద్యమకారుల గుర్తింపు పైకమిటీని నియమించాలి

### ఉద్యమకారుల సంక్షేమంపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**మంగపేట మార్చి 01(జనంసాక్షి):** తెలంగాణలో ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్, కో కన్వీనర్లు గాదె శ్రీనివాస్, ఈదునూరి రవీందర్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని కమలాపురం గ్రామంలో ఉద్యమకారుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ , చందూలాల్‌లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఉద్యమకారు గుర్తించే విధంగా కమిటీని నియమించాలని వారు కోరారు. అలాగే త్వరలోనే మండల, జిల్లాస్థాయి తెలంగాణ ఉద్యమకారులతో జిల్లా కేంద్రంలో మహాజన సభను ఏర్పాటు చేసి కార్యచరణ రూపకల్పనను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్, చందులాల్, మండల కన్వీనర్ గాదే శ్రీనివాసచారి, కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, పప్పు వెంకట్ రెడ్డి, చిలకమర్రి రాజేందర్, మల్లికంటి శంకర్, చీకటి సుధాకర్, గుడిసేవ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## గూడూరులో ఉచిత వైద్య శిబిరం



**పాలకుర్తి, మార్చి 01 (జనంసాక్షి):** మండలంలోని గూడూరు గ్రామంలో ఉచిత వైద్య విభిరాన్ని ఆదివారం గ్రామ సర్పంచు మాచెర్ల స్వరూప ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన డాక్టర్ ఏలే శిరీష్మ అధ్వర్యంలో వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దంత, కంటి, చర్మ సమస్యలతో పాటు గుండె, లివర్, మూత్ర సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిం చారు. అలాగే ప్లాస్టిక్ సర్జరీ, ఫైల్స్, ఫిట్స్, కడుపు నొప్పి, జ్వరం, దగ్గు వంటి సమస్యలకు వైద్యంతో పాటు సలహాలు అందించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ శివారులోని తండాలు, గూడాల నుంచి ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మాచెర్ల పుల్లయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

### భారత్ పెట్రోలియం బిపిసిఎల్

## లక్కీ విజేత బిచ్చ నాయక్



**పాలకుర్తి (జనంసాక్షి):** జనగామ జిల్లా,పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి గ్రామంలోని భారత్ పెట్రోలియం బిపిసిఎల్ బంక్ లో దీపావళి పండుగ సందర్భంగా లక్కీ లాటరీ ద్వారా 300 రూపాయల నుండి ఆ పైగా పెట్రోల్ మరియు డీజిల్ పోసుకున్న వినియోగదారులను లాటరీ ద్వారా డ్రా తీయగా, హర్య తండా గ్రామ సర్పంచ్ కునుసోతు బిచ్చనాయక్ అదృష్టం వరించింది. ఈ సందర్భంగా దర్దేపల్లి భారత్ పెట్రోలియం బీపీసీఎల్ బంక్ డీలర్ కడుదూరి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిగా మోటార్ సైకిల్ ను అందించారు. అనంతరం బిచ్చ నాయక్ మాట్లాడుతూ భారత్ పెట్రోలియం వారు ప్రవేశపెట్టిన ఈ పథకంలో 300 రూపాయలతో పెట్రోల్ పోసుకోగా లాటరీ ద్వారా నాకు బైక్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా బిపిసిఎల్ సేల్స్ ఆఫీసర్ నవీన్ శర్మ. డీలర్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరి వేసుకొని యూవకుడు ఆత్మహత్య



**ంబ్బెన, (జనంసాక్షి ):** కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం రాజారాం గ్రామానికి చెందిన పూదరి కిరణ్ వయసు (32) శనివారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### ఈ నెల 5న గూడూరులో

## వారంతపు సంత ప్రారంభం

**పాలకుర్తి, (జనంసాక్షి):** ఈ నెల 5న మండలంలోని గూడూరులో వారంతపు సంతను ప్రారంభించనున్నట్లు సర్పంచు మాచెర్ల స్వరూప పుల్లయ్య తెలిపారు. ఆదివారం ఆమె ఇక్కడ మాట్లాడుతూ ఈ సంతలో నిత్యవసర సరుకులతో పాటు కాయకూరలు, బట్టల దుకాణాలు, చేపలు విక్రయించేందుకు సంత ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సంత ప్రారంభోత్సవానికి మండలంలోని పలు గ్రామాల నుంచి చిరు వ్యాపారులు తరలిరావాలని కోరారు.

## భీమదేవరపల్లి మండల సీనియర్ జర్నలిస్టుకు ఎమ్మార్పీఎస్ నివాళి



**భీమదేవరపల్లి మార్చి 01(జనంసాక్షి) :**మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రమణారెడ్డి అకాల మరణంపై ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం ఆయన నివాసానికి చేరుకున్న నాయకులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమణారెడ్డి తెలంగాణ ఉద్యమంతో పాటు ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా సాగిన ఉద్యమానికి తన రచనలు,పత్రికా సేవల ద్వారా విశేషంగా సహకరించినట్లు నాయకులు పేర్కొన్నారు. మండలం ఎమ్మార్పీఎస్ తరఫున ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాట్ల వెంకటస్వామి మాదిగ, తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సామాజిక సేవలో యువకులు



**కౌటాల (జనంసాక్షి):** మండలంలోని కన్నెపల్లి గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా సామాజిక సేవ కార్యక్రమం చేపట్టారు. నా ఊరు నా బాధ్యతలో మేమున్నాం అంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో రోడ్లకు ఇరువైపుల శ్రమదానం చేశారు. పోచమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. రోడ్ పై పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేశారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని ప్రజలందరు ఆరోగ్యకరంగా ఉండాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాన్ని ప్రతి నెల రెండుసార్లు - మొదటి ఆదివారం , చివరి ఆదివారం నిర్వహించనున్నట్లు యువకులు తెలిపారు. ఒకే రకమైన టీ-షర్టులు ధరించి, కలిసికట్టుగా గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే సర్పంచ్ మోర్లే పార్వతి ఆలోచనకు తోడ్పడడం తమకు గర్వకారణమని యువత పేర్కొంటూ, ఈ సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ రూరల్, మార్చి 1 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాయుడు వాడలో గల చాత్తాద శ్రీవైష్ణవ సంఘంలో నూతన జిల్లా, డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వకుళాభరణం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వకులాభరణం కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. డివిజనల్ అధ్యక్షులుగా దాస్యం డాక్టర్ కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శిగా అనంతశయనం మనోహర స్వామి బాధ్యతలు స్వీకరించారు. గౌరవాధ్యక్షులుగా దాస్యం లింబగిరి స్వామి, తిరునగరి లక్ష్మణస్వామి ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా వేణుపతి, తిరునగరి రమాదేవి, తిరునగరి వినోద్, ఆర్తి నరసింహస్వామి ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలిగా కాకుస్తం రమాదేవి, సంయుక్త కార్యదర్శులుగా రంగ శేఖర్, కార్తీక్ స్వామి, శేష సాయి, రామకృష్ణ, వింజమర రాజు బాధ్యతలు చేపట్టారు. ఆర్థిక కార్యదర్శిగా తిరుక్కోవల సుదర్శన్, గౌరవ సలహాదారుగా తిరునగరి సురశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ధర్మపురి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఆ సూరి రాము, రేణుక రాకేష్, సుమంగళి, నరసిం హ స్వామి, భరద్వాజ్, సుదర్శన్, వసుంధర తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ సం ఘం అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు.



## పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన డీజీపీ



**వరంగల్ బ్యూరో, మార్చి 01 (జనం సాక్షి**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి . శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సాయంత్రం హన్మ కొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి అనంతరం పునరుద్ధరించిన ఆధునిక సదుపాయాలతో రూపొందించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించారు.పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన ఈ అతిథి గృహం భవిష్యత్‌లో శాఖకు మరింతఉప యోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడగండ్ల వాన పడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటు

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

**ఏటూరునాగారం,మార్చి 01(జనంసాక్షి).** గత సంవత్సరం పద్దవడగళ్ల వానకు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశ వైఖరి ఖండించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు 10000 రూపాయలను వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రకటించి కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు.ములుగు జిల్లా లోని గోవిందరావుపేట, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించినప్పటికీ సంవత్సరం గడిచిన ఇప్పటివరకు చెల్లింపులు జరగకపోవడం సిగ్గుచేటు అని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల కష్టాలను మాటల్లోనే పరిమితం చేయడం తగదు, ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని, ప్రభు త్వం బాధ్యతగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలని తీవ్రంగా విమర్శించారు. మంత్రులు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు తప్ప ఇప్పటివరకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంత్రులు మేల్కొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలి, లేనిపక్షంలో రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కూడా హెచ్చరించారు.



## 47 వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చెన్నారావుపేట, మార్చి 1 ( జనం సాక్షి):** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1978 - 79 వ సంవత్సరంలో 9వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో గడిపిన తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి నుంచి శాశ్వతంగా విడిపోయిన గురువులు, తోటి విద్యార్థులను స్మరించుకొని నివాళులు అర్పించారు. అనంతరం గురువులు కంది వీరభద్రారెడ్డి, వీరస్వామి, చంద్రశేఖర్ లను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సమావేశంలో పూర్వ గురువులు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 47 సంవత్సరాల క్రితం 9వ తరగతి చదివిన వారంతా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ సిటిజన్ క్లబ్ మండల ప్రెసిడెంట్ ఈగ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు గోల్కొండ అరుణ, సుధారాణి, విజయ, కొడం అరుణ, చందుల దేవమ్మ, పత్తి పూలమ్మ, నల్ల విజయ, బండారు సత్యం, కంది కృష్ణారెడ్డి, పత్తి అనంతరెడ్డి, గట్ల కిష్టయ్య, గంధం బుచ్చి రాములు, ముత్యం సాంబయ్య, గాబ్రియల్, పర్స నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**మరిపెడ మార్చి 1 (జనం సాకి**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు మండల పరిషత్ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాకుండా సమస్త ప్రజలకు ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. గిరిజనుల కు దశదిశలను చూపి హైందవ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అహింసా సిద్ధాంతానికి పునాది వేసిన మహనీయుడిగా ఆయన నిలిచారని అన్నారు.గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం రాష్ట్ర గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం గ్లోబల్ స్కూల్, గురుకుల పాఠశాల విద్యార్థులచే ఆట పాటలు జరిగాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ ఈసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సునీత రవీందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ వైట్ చైర్మన్ పెద్ద బోయిన ఆవిలిమల్లు యాదవ్, మరిపెడ టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, మండల సీనియర్ కాంగ్రెస్ పాలిటీ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రభుత్వ అధికారులు,బంజారా యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్

**హనుమకొండ ప్రతినిధి మార్చి 1( జనం సాక్షి) :**క్రీడాకారులు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో ఏ బి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ తో కలిసి సందర్శించారు అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ట్రస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి బాగా కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి చేరుకోవాలి అని అన్నారు క్రీడలతో పాటు చదువు కూడా చాలా ముఖ్యమని తెలిపారు భవిష్యత్తులో తల్లిదండ్రుల ఆశలు ఆశయాలు నెరవేర్చే విధంగా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ ప్రవీణ్ భరత్ పవన్ కుమార్ గణేష్ రాహుల్ సందీప్ నాగరాజ్ కిట్టు నవీన్ ప్రవీణ్ సాయి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## పట్టణంలో వికాస తరంగిణి శ్రీ గోవింద పరివార్ శాఖ ప్రారంభం



**రామకృష్ణాపూర్, మార్చి01(జనంసాక్షి):** వికాస తరంగిణి గోవింద పరివార్ నూతన శాఖ రామకృష్ణాపూర్ పట్టణం సూపర్ బజార్ లో ఆదివారం ప్రారంభమైంది. ఏరియా జిఎం రాధాకృష్ణ , మందమర్రి సిఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశ్యంను నిర్వాహకులు వివరించారు. స్వర్ణామృతప్రాశన ద్వారా 16 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న చిన్నారులకు మందులు పంపిణీ చేయడం జరుగుతు ందని, ఇట్టి మందులు వాడినట్లయితే జ్ఞాపకశక్తి, జీర్ణశక్తి, రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ఇతర రోగాలు పిల్లల దరిచేరవని చెప్పారు. ప్రతి నెల శాఖ ద్వారా పుష్యమి నక్షత్రం రోజున మందులు పంపిణీ చేయడం జరుగుతు ందని, కనుక తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గాలి వనజ, శేఖర్, పవన్ కుమార్, రవి పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**తాండూర్, మార్చి 01(జనం సాక్షి)** మంచిర్యాల్ జిల్లా :తాండూరు మండలం మాదారం టౌన్షిప్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐఎన్టీయూసి సీనియర్ నాయకునిగా సింగరేణి మైనింగ్ సర్దార్ పొందిన గీట్ల సంజీవరెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి విచ్చేసి వారికి వారి దంపతులకు శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాదారం సర్పంచ్ కృష్ణ పల్లి లక్ష్మణ్ , రాజీవ్ నగర్ ఉపసర్పంచ్ కాపార్తి సుభాష్, మాదారం ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుల తోట శ్రీనివాస్ నూలొగొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పాలకుర్తి విద్యార్థి ఎంపిక



**పాలకుర్తి, మార్చి 01(జనంసాక్షి)** నేడు (2)న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగనున్న రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పాలకుర్తి జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థి ఎలబోయిన చరణ్ రాజ్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పాయం శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెలలో స్టేషన్ఘన్పూర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్న చరణ్ రాజ్ మంచి ప్రతిభ కనబరచాడని, దీంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎం పికైనట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన చరణ్ రాజ్ ను పాలకుర్తి సర్పంచు కమ్మగాని విజయ నాగన్న, పీడీ మామిండ్ల సోంమల్లు, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, బలరాం, బైకాని వెంకన్న, మమత అభినందించారు.

# కోటంచకు కొత్త సొబగులు

ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.12.15 కోట్లు మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు. సీఎం అండదండలతో వెంటనే ఈ ఆలయ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టి, ప్రారంభించిన 10 నెలల కాలంలోనే శరవేగంగా పనులు పూర్తి చేయించారు. కోటంచ క్షేత్రంలో అమ్మవార్ల ప్రతిష్టాపనకు లక్ష్మీనరసింహ స్వామికి ఇరువైపులా ఉప గర్భాలయాలు నిర్మించారు. ఉగ్రత్వానికి ప్రతి రూపమైన లక్ష్మీనరసింహస్వామి స్తంభం నుంచి ఆవిర్భవించిన దానికి సంకేతంగా ధర్మాలయ మండపం, నలదిక్కుల రాయి శిలలతో స్తంభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ పరిసరాలు వెడల్పు చేయడంతో పాటు సీసీ నిర్మించారు. ఆలయానికి ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంతోపాటు రహదారుల విస్తరణ చేపట్టారు. కార్పొరేట్ స్థాయిలో వీఐపీ అతిథి గృహాల నిర్మాణం పూర్తయింది. ఈ క్రమంలోనే గత నెల 18 నుంచి 21 వరకు విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత గత నెల 26నుండి ఈ నెల 5వరకు జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి.



**ఆలయానికి 4వందల ఏళ్ల చరిత్ర..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సుమారు 400 ఏళ్ల క్రితం స్వయంభువుగా వెలిసినట్లు చరిత్ర చెబుతోంది. పూర్వం రైతులు ఈ ప్రాంతంలో పొలం దున్నుతుండగా, వారి కొడవలి ఒక రాయికి తగిలి విరిగిపోయిందట. అక్కడ తవ్వగా నరసింహ స్వామి విగ్రహం బయటపడింది. అందుకే ఈ ప్రాంతానికి 'కొడవలి వంకర్లు', 'కొడవలి వంచె' అని పేరు వచ్చి, కాలక్రమేణా అది కొడవటంచగా మారింది. ఈ ఆలయ పరిసరాల్లోని వీరభద్ర, మల్లికార్జున, సోమనాథ ఆలయాలు 12వ శతాబ్దపు కాకతీయ శిల్పకళా రీతులను ప్రతిబింబిస్తాయి. సంతానం లేని దంపతులు ఇక్కడి ఆలయాల్లో మూడు రోజుల పాటు ఉండి పూజలు చేస్తే సంతానం కలుగుతుందని భక్తులకు బలమైన నమ్మకం ఉంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలతో బాధపడేవారు ఇక్కడ 20 నుండి 40 రోజుల పాటు బస చేసి స్వామివారిని దర్శించుకుంటే ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. భక్తులు తమ కోరికలు నెరవేరిన తర్వాత గడ్డితో చేసిన ఏనుగులు, గుర్రాలు, మేకల బొమ్మలను కొత్త బట్టలతో అలంకరించి, వాటిని ఎడ్లబండ్లు లేదా ట్రాక్టర్లకు కట్టి ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేస్తారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నుండి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. హోలీ సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ప్రతిరోజూ మూడు పూటలా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. వాహన పూజల కోసం ఈ క్షేత్రం చాలా ప్రసిద్ధికెక్కింది.

**కోటంచలో కొనసాగుతున్న జాతర..**

కోటంచలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు గత నెల 26నుండి కొనసాగుతున్నాయి. ఈ నెల 5వరకు జాతర కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరిగే ఈ జాతర ఆలయం పునర్నిర్మాణంతో ఈ సారి మరింత భక్త జనసందోహం మధ్య కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీ స్వామివారి సింహవాహన సేవ నిర్వహించారు. దేవాలయ మాఢ వీధుల గుండా ఊరేగింపు చేశారు. రాత్రి 8గంటలకు గరుడోత్సవం, సదస్యము జరిపారు.

**మెరుగైన రవాణా సౌకర్యం..**

కొటంచ ఆలయానికి రవాణా సౌకర్యం మెరుగుపడింది. ఆలయ పునర్నిర్మాణం కావడంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భాగిర్తిపేట క్రాస్ రోడ్ నుండి కోటంచ ఆలయం వరకు నూతనంగా డబుల్ తారు రోడ్డు నిర్మాణ పనులు కూడా చేయించి, భక్తులకు ఇబ్బందులు లేకుండా కృషి చేశారు. వరంగల్, హన్మకొండ, పరకాల తదితర పట్టణాలతో పాటు, చుట్టు ప్రక్కల ఉన్న మండలాలు, గ్రామాల భక్తులు, సుదూర ప్రాంతాల భక్తులు కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఈ ఆలయం భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి సుమారు 25 కి.మీ దూరంలో, రేగొండ మండలం నుండి 7 కి.మీ దూరంలో ఉంది. వరంగల్, హన్మకొండ నుండి రేగొండ మీదుగా బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి.

## 1వ తరగతి నుండి త్రిభాషా విధానం సరికాదు...

- ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అని వ్యాఖ్యానించడం వెనక్కి తీసుకోవాలి...
- డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య...



చెన్నారావుపేట, మార్చి1( జనం సాక్షి): 1వ తరగతి నుండి త్రిభాషా విధానం సరికాదని, ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అని వ్యాఖ్యానించడం వెనక్కి తీసుకోవాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ విద్యా విధానం 2026 పేరుతో ముఖ్యమంత్రికి సమర్పించిన రిపోర్టులో 1వ తరగతి నుంచి మూడు భాషల విధానం ప్రవేశపెడతామని పేర్కొనడం ద్వారా విద్యార్థుల బాల్యం పై భారం పడుతుందన్నారు. తెలంగాణ విద్యావిధానం 2026 రిపోర్టు లో కొన్ని అంశాలు స్వాగతించేవిగా ఉన్నప్పటికి మరికొన్ని అంశాలు అసంబద్ధంగా కనపడుతున్నాయని వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయడం ఆహ్వానించిదగ్గ విషయమైనప్పటికి పూర్వ ప్రాథమిక విద్యను బోధించడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉందని ప్రత్యేక కళాశాలల ద్వారా శిక్షణ ఇచ్చి కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా పర్మినెంట్ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించాలన్నారు.



## వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వేల ఆర్థిక సహాయం

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మేడారం వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వంగాల సోమిరెడ్డి మాట్లాడుతూ మా అసోసియేషన్ లో గల సభ్యుడు చల్వాయి గ్రామానికి చెందిన సత్తుభద్రయ్య గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో చనిపోవడం జరిగింది. మా వెల్డింగ్ షాప్ అసోసియేషన్ వారందరూ కలిసి భద్రయ్య కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఏకుల ధనుంజయ, పోగుల సాంబయ్య, దూడల రవి పాల్గొన్నారు.



**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**పర్వతగిరి,మార్చ్ 1(జనంసాక్షి) :** ఏనుగల్లు, జడ్పీహెచ్ఎస్ స్కూల్, 2001 2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, సమ్మయ్య, రాములు, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, రావు మనోహర్,రామ్మూర్తి, నర్సింగ్,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నెల స్వచ్ఛ వంగర కార్యక్రమం

**ప్రజా ప్రతినిధులతో గ్రామ శుభ్రతకు శ్రీకారం**



**భీమదేవరపల్లి:మార్చి 01(జనం సాక్షి) :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వంగర గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహిస్తున్న స్వచ్ఛ వంగర' కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలోని రెండో వార్డులో విస్తృత శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ నాయకత్వంలో నిర్వహించబడింది.రెండో వార్డులోని ప్రధాన రహదారులు, కాలనీలు,కాలువలు మరియు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజల సమిష్టి భాగస్వామ్యంతో ప్రతి నెల ఒక రోజు ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ, గ్రామ శుభ్రత ఒకరోజుతో పూర్తయ్యే కార్యక్రమం కాదని ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటిస్తూ చెత్తను క్రమబద్ధంగా పారవేయడం ద్వారా స్వచ్ఛమైన వంగర నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓలాల రమేష్,వార్డు సభ్యులు మారం సతీష్, మిడిదొడ్డి తిరుపతి, రమేష్,కాల్వ అంజలి, రామారావు, స్వరూపతో పాటు పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## విస్ డమ్ స్కూల్ ఫేర్వెల్ డేలో పాల్గొన్న శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట.మార్చి1(జనం సాక్షి) :** నర్సంపేటలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన విస్ డమ్ హై స్కూల్ చైర్మన్లు జాంగిర్, జావిద్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పదో తరగతి క్లాస్ విద్యార్థి, విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమానికి ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా . అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ . మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా అదే



విధంగా పాఠశాలకు నర్సంపేట పట్టణానికి మంచి పేరు వచ్చే విధంగా తయారు కావాలని, మంచి బావి భారత పౌరులుగా మారాలని ఆకాంక్షించారు, వైస్ చైర్మన్ గంధం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు మంచి చదువులు అభ్యాసించి ఉత్తమ ఫలితాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, ములుకల వినోద-సాంబయ్య, వేముల సంధ్య-సాంబయ్యగౌడ్, భాణాల ప్రసన్న-శ్రీనివాస్ వేల్పుల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు..

## 1996-97 పదో తరగతి మిత్రుల చేయూత

**రూ.50,000 ఆర్థిక సహాయం....**



**ఆత్మకూరు, మార్చి 1 (జనం సాక్షి):** ఒక మిత్రునికి ఆపద వచ్చిన సమయంలో "మేమున్నాం" అని అండగా నిలబడటం స్నేహబంధం గొప్పతనాన్ని తెలియ జేస్తుంది. అలాంటి అరుదైన ఉదాహరణగా 1996-97 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు నిలిచారు. తమ స్నేహితుడు గోవర్ధన్ స్మృతిలో, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు భరోసా కల్పించేందుకు వారు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా మిత్రులు గోవర్ధన్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయనతో గడిపిన స్మృతులను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు మనోబలం నింపారు. "మేమున్నాం" అనే నమ్మకాన్ని కలిగిస్తూ, వారి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.50,000 విలువైన పోస్టాఫీస్ బాండ్ పత్రాలను అందజేశారు. మిత్రుల ఈ చర్య కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, ఒక ఆత్మీయ బంధానికి ప్రతీకగా నిలిచింది. స్నేహం అంటే కేవలం జ్ఞాపకాలు కాదు, అవసర సమయంలో చేయూతనివ్వడం అనే సందేశాన్ని 1996-97 బ్యాచ్ మిత్రులు తమ కార్యాచరణతో మరోసారి రుజువు చేశారు. మిత్రుల సేవాభావం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా పుష్పయాగం

**వరంగల్ ఈస్ట్, మార్చి 01(జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం రామన్నపేట బట్టల బజార్లో గల బాలానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల రంగు రంగుల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. అదేవిధంగా రకరకాల రంగుల పుష్పాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు పుష్ప యాగాన్ని వీక్షించేందుకు వచ్చారు. తమ భక్తి భావాన్ని చాటారు. ఆలయ ఈవో రత్నాకర్, చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, ఉత్సవ కమిటీ బాధ్యులు, సభ్యులు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాలను అందించారు.